క్లుప్తంగా

అవగాహన సదస్సులు అభినందనీయం

మణుగూరుటౌన్: మహిళలకు వైద్యారోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవన శైలి, అవయవదానాల రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సును ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం శివలింగాపురం పీహెచ్‌సీలో 'ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం'కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం, ప్రజాభాగస్వామ్యం ద్వారా రక్తదాన శిబిరాలు, నిశ్చయ్ మిత్రా వాలంటీర్ల వంటి సేవలు పొందవచ్చన్నారు. సమీపంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, సామాజిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 100 పడకల ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీల్, పీహెచ్‌సీ వైద్యులు నిశాంత్‌రావు, గైనకాలజిస్ట్ పద్మ, ప్రభుత్వ అధికారులు, ఆశావర్కర్లు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో బుబూగంగా ఎర్రగుంట పీహెచ్‌సీ వద్ద బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ స్నేహ ప్రత్యేకంగా మహిళలకు వైద్య పరీక్షలు చేశారు. అదనపు చికిత్సలు అవసరం ఉన్నవారిని పెద్దాసుపత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు ప్రియాంక, తన్మయి పాల్గొన్నారు.

రామయ్యకు పునర్వసు కల్యాణం



కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామి వారికి మాసకల్యాణం ఘనంగా నిర్వహించారు. గోదావరి నదీ జలాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజల నడుమ కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు వీక్షించి అక్షింతలు, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు భార్గవాచార్యులు, అమరవాది కృష్ణమాచార్యులు, శ్రీకాంత్ వెంకటాచార్యులు, నరసింహాచార్యులు, మల్లారి రవికుమార్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతలో అందరూ భాగస్వాములవ్వాలి



మణుగూరుటౌన్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

మణుగూరుటౌన్: పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వాములై శుభ్రమైన జీవన విధానం మెరుగుపర్చాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ అన్నారు. బుధవారం స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తహసీల్దార్ నరేశ్, ఎంపీడీఓ శ్రీనివాస్, మెప్మా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు చెత్త, శుభ్రతపరంగా అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

దుమ్ముగూడెం: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లా,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై నా వారిని బుధవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని సురవరం ఎంపీపీఎస్ పాఠశాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు మచ్చా బాబురావు, మండల స్థాయిలో ఎంపికైన బొల్ల మంగవేణి (జడ్ వీరభద్రారం పాఠశాల), దగ్గుపల్లి శ్రీనివాసరావులను ఎంఈఓ సున్నం సమ్మయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పర్ణశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఏజే ప్రభాకర్, ఉపాధ్యాయులు వేముల శ్రీనివాసరావు, సంధ్యా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పినపాక: మండల పరిధిలోని ఈ బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి పంచాయతీలకు చెందిన సుమారు 150 కుటుంబాలు బుధవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బయ్యారం గ్రామంలోని కృష్ణుడి దేవాలయం ప్రక్కన ఏర్పాటుచేసిన సమావేశంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు రామనాథం, నాయకులు లక్ష్మీరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: క్యాంప్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ



పినపాక: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ



చర్ల: తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ..

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నియోజకవర్గాల్లోని అన్నిచోట్ల బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కాగా, ఇదే కార్యక్రమాన్ని వివిధ పార్టీలు వేరువేరు పేర్లతో నిర్వహించాయి. అధికారులు పార్టీల నాయకులు ప్రసంగించగా.. ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దమ్మపేట: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఉద్యోగులు



మణుగూరుటౌన్: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ కళాశాలలో ప్రసంగిస్తున్న డీన్ డాక్టర్ హేమంత్ కుమార్



గుండాల: పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ రవీందర్



చంద్రుగొండ: జాతీయ జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి



ములకలపల్లి: జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ గనియా



అన్నపురెడ్డిపల్లి: జాతీయ జెండావిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ మహాలక్ష్మి



అశ్వాపురం: తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం..



దుమ్ముగూడెం: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ వివేక్‌రామ్



దుమ్ముగూడెం: జెండా ఎగురవేస్తున్న సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు



భద్రాచలంటౌన్: వేడుకల్లో బీజేపీ నాయకులు

'ఆర్అండ్‌బీ'లో ఉత్సవం ఉండదా?

అశ్వాపురం: మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉన్నట్టా లేనట్టా అని మండల కేంద్ర ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేయలేదు. దీంతో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉంటున్నారా.. లేదా అని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలానికి ఏఈ లేక ఆర్అండ్‌బీ శాఖపై పర్యవేక్షణ కొరవడింది.

డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి ఈనెల 18, 19 తేదీల్లో (నేడు, రేపు) స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్ మిల్టన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన, తత్సమాన అర్హత కలిగిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలలో సమర్పించి అడ్మిషన్ పొందాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఒకే రోజు నాలుగు ప్రసవాలు

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం ఒకే రోజు నాలుగు కాన్పులు చేశారు. ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ రాధ రుక్మిణి పర్యవేక్షణలో ఆస్పత్రి గైనకాలజీస్టు డాక్టర్ మౌనిక ఈ కాన్పులు జరిగాయి. ఆస్పత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ఏరియా ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, సాధారణ కాన్పులు సాధ్యం కాని పక్షంలోనే శస్త్ర చికిత్స చేస్తున్నామని తెలిపారు.

పోరాటాలు కొనసాగిస్తాం..

పినపాక: తెలంగాణ పోరాట అమరవీరుల పోరాటాలు స్ఫూర్తిదాయకమని, ప్రజల తరుపున పోరాటాలు కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న అన్నారు. బుధవారం బయ్యారం క్రాస్ రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు లేకుండా చూడాలి



పోలీస్ స్టేషన్‌లో ఆయుధాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్ రెడ్డి

పినపాక: మండల పరిధిలోని ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసులు లేకుండా చూడాలని, కేసులను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన స్టేషన్ సందర్శించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎఫ్ఐఆర్ కాపీలు, ఆయుధాలను, వాటి పనితీరును పరిశీలించారు. ఆయుధాలు జాగ్రత్తగా ఉంచాలని, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు. గిరిజన గ్రామాలను సందర్శించి వారిని చైతన్యపరిచేందుకు అన్ని విధాల ప్రయత్నించాలని, వారికి జీవనోపాధి చూపాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పోషణమాసంపై అవగాహన ర్యాలీ

అశ్వారావుపేటరూరల్: జాతీయ పోషణ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం అశ్వారావుపేట ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు మానవహారం నిర్వహించి పోషణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ ముత్తమ్మ మాట్లాడుతూ.. పోషణ మాస కార్యక్రమంలో ప్రతి భాగస్వామ్యం కావాలని, ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 16 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ అలేఖ్య, సూపర్‌వైజర్లు సౌజన్య, పద్మావతి, రమాదేవి, వరలక్ష్మి, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మణుగూరురూరల్: పోషకాహారం వల్ల ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మణుగూరు ఐసీడీఎస్ సీడీపీఓ జయలక్ష్మి తెలిపారు. మండలంలోని గుట్టమల్లారం రైతు వేదిక వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జయలక్ష్మి మాట్లాడారు. అనంతరం పోషణ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాలలో సూపర్‌వైజర్లు జి.పద్మ, భద్రమ్మ, సత్యవతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

క్రీడలతో విద్యార్థుల్లో ఉత్సాహం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తదితరులు

భద్రాచలంటౌన్: విద్యార్థులు చదువుకి మాత్రమే పరిమితం కాకుండా క్రీడలు మీద శ్రద్ధ చూపాలని, క్రీడలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజులగా జరుగుతున్న పాఠశాల జోనల్ లెవల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఏఎస్పీ బుధవారం పాల్గొని మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడలు, క్రమశిక్ష చాలా అవసరమని చెప్పారు. అనంతరం గెలుపొందిన విజేత జట్లకు బహుమతులతోపాటు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ టి.రమ, పద్మ, సుధాకర్ రెడ్డి, రాజా శ్రీనివాస్, సుజాత, రమేష్, రాంబాబు, పామర్తి శ్రీను, రాంబాబు, రజిని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

తమ సమస్యలను పరిష్కరించాలని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లోని డైలీవేజ్ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం ఆరోరోజుకు చేరుకుంది. కార్మికులు వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పలు పార్టీలు, సంఘాల నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి మద్దతును తెలిపారు. ప్రజా ప్రతినిధులకు వినతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



దమ్మపేట: దుర్గం గొల్లగూడెంలో రోడ్డు ఊడుస్తూ నిరసన తెలుపుతున్న ఆశ్రమ పాఠశాల కార్మికులు

విద్యార్థుల ప్రతిభ

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని కే రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన సాంస్కృతిక పోటీల్లో రాణించారు. కాళోజి పుట్టిన రోజు సందర్భంగా జిల్లా స్థాయి ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 10వ తరగతికి విద్యార్థులు సున్నం సుచిత్రకు ఏకపాత్ర అభినయం (శ్రీకృష్ణదేవరాయల)లో మొదటి బహుమతి, ఉబ్బ అవంతికి తెలుగు పద్యాల విభాగంలో మొదటి బహుమతి, సేరం జస్మితకు నాటికల విభాగంలోని రామాయణానికి ద్వితీయ బహుమతి అందింది. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

నిర్లక్ష్యం వీడాలి

మణుగూరురూరల్: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ అన్నారు. బుధవారం మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ, ఏరియా వర్క్‌షాప్, స్టోర్స్ వద్ద జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్య నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ.. డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ.. ఈ నెల 19న జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశాల్లో ఏఐటీయూసీ నాయకులు ఎంవి.రాంనర్సయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, డి.సందీప్, యుగంధర్, ఉపేందర్, కోటేశ్వరరావు, రమేష్, సరేష్, త్రినాథ్, రంజాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

చంద్రుగొండ: మండలంలోని పోకలగూడెం గ్రామంలో అధ్వానంగా మారిన బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో బుధవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పోకలగూడెం, వెంకట్యాతండా రెండు పంచాయతీలకు ప్రధాన వారధిగా ఈ మార్గం ఉంది. కొన్నేళ్లుగా ఈ రోడ్డుకు ఎలాంటి మరమ్మతులు లేకపోవడంతో, గుంతలమయంగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. కాంగ్రెస్ మండల నాయకుడు భోజ్యా నాయక్‌కు అప్పజెప్పడంతో.. ఆయన వెట్‌మిక్స్ కంకరతో గుంతలు పూడ్చించారు.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: మండల పరిధిలోని పగిడేరు గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘ సభ్యుడు వేలేటి శ్రీనివాస్ సతీమణి అరుణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యఖర్చుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మణుగూరు మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం నాయకులు బుధవారం వారి నివాసానికి వెళ్లి వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలను అందజేశారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, నాయకులు లక్ష్మీశెట్టి ప్రసాద్, సుధా వెంకటేశ్వర్లు, మామిడిపల్లి ప్రసాద్, కోయ హనుమంతరావు, సచ్చు మార్కొండయ్య, రామచందర్, భాస్కర్, యశ్వంత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

పినపాక: పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బాధ్యతాయుతంగా పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ తాతారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2024–25కు సంబంధించిన ఉపాధి హామీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 320 పనులకు గాను సుమారు రూ.5కోట్ల 58లక్షల 52వేల 649 ఖర్చు చేసినట్లు అధికారులు వివరించారు. అందులో సంబంధిత అధికారుల నుంచి 89 వేల రూపాయలు రికవరీ చేశామని, పంచాయతీ కార్యదర్శులకు 26 వేల రూపాయల వరకు పెనాల్టీ విధించామని తాతారావు తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఓ ఎస్.రవికుమార్, సోషల్ ఆడిట్ వింగ్ రమణారావు, ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్ర స్వామి, పీఆర్ఏఈ వంశీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



బూర్గంపాడు: కేక్ కట్ చేస్తున్న నాయకులు

బూర్గంపాడు: మండల పరిధిలోని సారపాక సెంటర్‌లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకనలు బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం..

ములకలపల్లి: ప్రధాని మోదీ జన్మదినోత్సం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక మంగపేట పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు యువకులు రక్తదానం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శులు పూనెం నవీన్ కుమార్, అత్యం మణికంఠ సాయి, ఉపాధ్యక్షులు తంగెళ్ల అంజనేయులు, అచ్చన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లారీలను మరోదారికి మళ్లించాలి



గ్రామస్తుల సమస్యను వింటున్న ఎండీసీ పీఓ శంకర్ నాయక్, సీఐ నాగబాబు



రోడ్డు పక్కన కాల్వలోకి దూసుకెళ్లిన లారీ

మణుగూరుటౌన్: కోడిముత్తయ్యగుంపు, చినరాయిగూడెం ఇసుక డీసిల్టేషన్‌కు నిత్యం వందల లారీల రాకపోకలతో కమలాపురం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం లారీలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. మరలా మంగళవారం ఇసుక కాంట్రాక్టర్ వ్యవహార శైలిని నిరసిస్తూ, లారీల మితిమీరిన వేగంతో జరుగుతున్న ప్రమాదాలు నిరసిస్తూ లారీలు నిలిపివేయగా.. కాంట్రాక్టర్‌కు, గ్రామస్తులకు వాగ్వాదం తారా స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో బుధవారం టీజీఎండీసీ పీఓ శంకర్ నాయక్, మణుగూరు సీఐ నాగబాబులు మణుగూరులో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామం మీదుగా లారీలు తిరగాలంటే రోజుకు ర్యాంపుకు 60 లారీలు మాత్రమే తిప్పాలని, పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు బస్సులు వచ్చే పరిస్తితి లేనందున, ఆ సమయాల్లో నిలిపివేయాలన్నారు. దసరా బతుకమ్మ వేడుకల సందర్భంగా సాయంత్రం వేళ లారీలు నిలిపివేయాలని 15 రోజుల తర్వాత లారీలు ఊరిపై కాకుండా మరో ప్రత్యామ్నాయ దారి చూసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులు ట్రాఫిక్ నిరోధించేందుకు 15 మంది తాత్కాలిక ఉద్యోగులను పెడతామని హామినివ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

కాల్వలోకి దూసుకెళ్లిన లారీ..

లారీల ఇష్టానుసారంగా తిరుగుతున్న తీరును నిరసిస్తూ ఓ వైపు గ్రామస్తులు లారీలు నిలిపివేస్తే.. ఇదే క్రమంలో సబ్ స్టేషన్ ఏరియాలో ఇసుక కోసం వచ్చే లారీ డ్రైవర్ మూడు లారీలను ఢీకొడుతూ...వేగంగా కాల్వలోకి దూసుకెళ్లాడు. అతను మద్యం సేవించి ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో ప్రాణాపాయం తప్పినా.. జరిగిన సంఘటన గ్రామస్తుల ఆవేదనకు అద్దం పడుతోంది. స్థానికులు, తోటి డ్రైవర్లు మద్యం మత్తులో ఉన్న సదరు డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు.